# తిరుపతి - చిత్తూరు

## భగవన్నామస్మరణతోనే ముక్తి

### -శ్రీవారి దర్శనంలో కంచి స్వామీ

తిరుమల, నవంబర్ 16(ప్రభాతవార్తప్రతినిధి:



కంచికామకోటిమఠం పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి శిష్యులతో కలసి ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా మహద్వారం వద్ద స్వాగతం పలికారు. శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు
## శాస్త్రోక్తంగా అంకురార్పణ

తిరుచానూరు నవంబర్ 16 ప్రభాత వార్త





తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు ఆదివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఈ సందర్భంగా సాయంత్రం పుణ్యాహవచనం, రక్షా బంధనం, చేపటారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో సేనాధిపతి ఉత్సవం వైభవంగ నిర్వహించారు. తరువాత అంకురార్పణ ఘట్టంలో భాగంగా భగవంతుని అనుజ్ఞ తీసుకుని షోడషోపచారాలు సమర్పించారు. సమస్తమైన విఘ్నాలు తొలగేందుకు విష్వక్సేనారాధన నిర్వహించారు. అమ్మవారి ఆలయం వద్దగల శుక్రవారపు తోటలో శ్రీభూవరాహస్వామివారిని ప్రార్థించి, గాయత్రి అనుష్టానం, భూసూక్తం పారాయణం చేశారు. ధూపదీప నైవేద్యం సమర్పించి మాషాచోరాలు బలిహరణ చేశారు. ఆ ప్రాంతాన్ని గోమూత్రం, గోమేయంతో శుద్ధి చేసి భూమాతను ఆవాహన చేసి వస్త్రసమర్పణగావించారు. భూమాత ఉద్వాసన అనంతరం పుట్టమన్ను తీసుకుని ఆలయానికి వేంచేపు చేశారు. యాగశాలలో వాస్తుదోష నివారణ కోసం హవనం నిర్వహించారు. ఆ తరువాత పాలికల్లో మట్టిని, నవధాన్యాలను ఉంచి పసుపునీళ్లు చల్లి బీజావాపనం చేపట్టారు. అనంతరం నివేదన, బలిహరణ, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి వీరబ్రహ్మం, సివిఎస్వో కె.వి.మురళీ కృష్ణ, ఆలయ డెప్యూటి ఈఓ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, ఏవీఎస్ రాధాకృష్ణమూర్తి, పలువురు అర్చకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ నెయ్యిలో పామాయిల్, రసాయనాలు కల్తీనే!

### -బోలేబాబాడెయిరీదే పాపం!!







తిరుపతి, నవంబర్ 16(ప్రభాతవార్త: తిరుమలడ్డూల తయారీకి నెయ్యిసరఫరా చేయడంలో కీలకంగా వ్యవహరించిన ఉత్తరాఖండ్ బోలేబాబాడెయిరీ పామాయిల్, రసాయనాలు, ముడిపదార్థాలతో నకిలీ నెయ్యి తయారుచేసి సరఫరా చేసిందనే నిర్ధారణకు సిబిఐ సిట్ అధికారులు తేల్చారు. ఆ డెయిరీకి పాలు సేకరణ గానీ, నెయ్యి ఉత్పత్తిచేసే వ్యవస్థలేదని స్పష్టం చేసింది. ఈ కల్తీ వ్యవహారంలో బోలేబాబాడెయిరీ షోమిల్‌జైన్ అనుచరుడు కోల్‌కత్తాలో నూనెల పరిశ్రమ నడుపుకుంటున్న పారిశ్రామికవేత్త జ్యోతిష్‌ను సిట్ అధికారులు విచారణ చేయడంతో మరిన్ని కీలక ఆధారాలు వెలుగుచూశాయి. దీంతో ఈ కేసు ఇప్పుడు మరో ప్రధాన మలుపుతిరిగింది. 2020-24మధ్య కాలంలో టిటిడికి అవసరమైన నెయ్యి సరఫరాకు టెండర్లు దాఖలు చేయాలని ప్రోత్సహించిన సూత్రధారులు ఇప్పుడు తెరపైకి రానున్నారు. అసలు ఆ డెయిరీ కార్యకలాపాలు తనిఖీ చేయకుండానే టిటిడి అధికారులు కాగితాలపైనే ఎలా అనుమతులిచ్చారనేది కీలకం కానుంది. టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు అప్పన్న నుండి సేకరించిన సమాచారం కూడా సిట్ అధికారులు పరిశీలిస్తున్నారు. 2022 సంవత్సరంలోనే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన డెయిరీలు మళ్ళీ నెయ్యిసరఫరాచేయడానికి ఎలా ,ఎవరు అంగీకరించారనేది తేలాల్సి ఉంది. కల్తీనెయ్యి బాగోతంలో సిబిఐ సిట్ అధికారులు గత పదినెలలుగా కీలకంగా లోతుగా చేపట్టిన దర్యాప్తులో ఇప్పుడు బాధ్యులైన పెద్దలను విచారణ చేయడానికి రంగం సిద్దంచేసుకున్నారు. ఇప్పుడు పిఎ చిన్నఅప్పన్న, కాంట్రాక్టర్ విజయకుమార్ కస్టడీకి తీసుకుంటే 20న మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని సిట్ విచారణ చేస్తే ఏం జరగనుందనేది టిటిడి వర్గాల్లో ఉత్కంఠగా మారింది.

## వైభవంగా లక్ష కుంకుమార్చన



తిరుచానూరు, నవంబర్ 16, ప్రభాత వార్త

తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఉదయం లక్ష కుంకుమార్చన సేవ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని శ్రీకృష్ణ ముఖ మండపంలో పద్మావతి అమ్మవారిని ఆశీనులను చేసి ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అర్చకులు శాస్త్రోక్తంగా లక్షకుంకుమార్చన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు లక్ష్మి అష్టోత్తరం, లక్ష్మి సహస్రనామాలను వల్లిస్తూ అమ్మవారిని కుంకుమతో అర్చన చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, పాంచరాత్ర ఆగమ సలహాదారు మణికంఠ భట్టర్, అర్చకులు బాబుస్వామి, పలువురు అర్చకులు, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## గూడూరులో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం



గూడూరు, నవంబర్ 16, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం వచ్చాక గూడూరు మున్సిపాలిటీలో తొమ్మిది కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పూర్తి చేస్తామని పనిచేస్తే టిడిపి ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ దివాకర్ రెడ్డి వెల్లడించారు. గూడూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభ కార్యక్రమానికి తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి హాజరయ్యారు. స్థానిక బాలాజీ నగర్ సెంటర్ వద్ద తుడా ఛైర్మన్‌కి ఎమ్మెల్యే సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. తదుపరి సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు. అనంతరం గూడూరు చెరువు కట్టను పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ కొరకు నిధులు మంజూరు చేయాలని తుడా ఛైర్మన్‌ని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ. 70 లక్షలతో పూర్తి చేశామన్నారు. తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తుడా పరిధిలోని అన్ని మున్సిపాలి టీలలో ప్రజలకు అవసరమైన త్రాగునీరు లైటింగ్ మౌలికవసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కిరణ్ కుమార్ పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు ,బిల్లు చెంచురామయ్య, రహీం, మస్తాన్ నాయుడు, సోమిశెట్టి చెంచురామయ్య ,రవీందర్ రెడ్డి, మట్టం శ్రావణి రెడ్డి, ప్రణీత్ యాదవ్, ఓం ప్రకాష్, సుమన్ లీలావతిలు పాల్గొన్నారు.

# యువకుడి దారుణ హత్య

### అప్పు ఎగ్గొట్టాలని పెదనాన్న కుమారుడినే హతమార్చాడు !!

### మృతదేహం వెలికితీత.. కుప్పంలో వెలుగు చూసిన దురాగతం !!







శ్రీనాథ్ మృతదేహాన్ని వెలికితీస్తున్న పోలీసులు, .కర్ణాటక పోలీసుల అదుపులో ఉన్న నిందితులు

కుప్పం, నవంబర్ 16 ప్రభాతవార్త

తీసుకున్న అప్పు ఎగొట్టాలని భావించి పెదనాన్న కుమారుడిని అన్న హతమార్చి, పూడ్చిపెట్టిన సంఘటన కుప్పంలో ఆదివారం వెలుగుచూసింది. కుప్పం పట్టణంకుచెందిన కమలనాథ్ కుమారుడు శ్రీనాథ్ తనకుటుంబంతో బెంగళూరులో స్థిరపడ్డాడు. సొంత ఇల్లు కూడా కట్టుకుని ఉన్నాడు. శ్రీనాథ్ చిన్నాన్న అయిన బలరాం కుమారుడు ప్రభాకర్ డికెపల్లిలో ఉంటూ 2013లో ఓ హత్య కేసులో నిందితుడుగా ఉండడంతో జైలుకు వెళ్లి 2022లో బయటకు వచ్చాడు. ఇతని భార్యది ముద్దనపల్లి. కాగా ప్రభాకర్ బెంగళూరులో శ్రీనాథ్ ఇంట్లో జరిగిన ఓ శుభకార్యంకు హాజరయ్యాడన్నారు. ఈ నేపథ్యంలో శ్రీనాథ్ బాగానే ఉండడంతో అతన్ని వ్యాపారం చేద్దాం అరవై లక్షలు పెట్టుబడి పెట్టు ఏడాది లోపే లాభాలు వస్తాయని చెప్పి ప్రభాకర్ శ్రీనాథ్ నుంచి దాదాపు 40లక్షలు అప్పు తీసుకున్నాడు. అయితే ఏడాది అనంతరం ఎలాంటి లాభం ఇవ్వలేదు, అసలు రాలేదని శ్రీనాథ్ ఈవిషయంగా ప్రభాకర్‌ను అడిగాడు. అయితే ప్రభాకర్ ఇవ్వలేదన్నారు. చివరకు తన పాప ఆరోగ్యం బాగా లేదని పది లక్షలు కావాలని అడిగితే గత అక్టోబర్ నెలలో కుప్పానికి రమ్మని ఇస్తానని చెప్పి పని కాలేదని ప్రభాకర్ పంపేశాడన్నారు. కుప్పం వచ్చే సమయంలో ఫోన్ తేవద్దని సైతం సూచించాడన్నారు. ఈ నేపథ్యంలో గత నెల 27న శ్రీనాథ్ కుప్పంకు వచ్చాడని అప్పటికే శ్రీనాథ్‌ను హతమార్చాలని నిర్ణయించుకున్న ప్రభాకర్ తనకు జైలులో పరిచయం అయిన చిత్తూరుకు చెందిన మరో నిందితుడ్ని కుప్పంకు పిలిపించుకున్నాడు. స్థానిక కాలనీలో అసంపూర్తిగా ఉన్న ఇంటిని ఇదివరకే కొనుగోలు చేసిన ప్రభాకర్ శ్రీనాథ్‌కు అక్కడకు తీసుకెళ్లి మత్తుమాత్రలు ఇచ్చాడన్నారు. అనంతరం అతని తలపై సమ్మెటతో కొట్టి హతమార్చి ఇంట్లో తీసిన గుంతలో పూడ్చిపెట్టి వెళ్లిపోయారన్నారు. తన భర్త కుప్పం వెళ్లి రాకపోగా శ్రీనాథ్ భార్య అక్టోబర్ 31న కుప్పంకు వచ్చి ప్రభాకర్‌ను అడిగితే తనకు తెలియదని పేర్కొన్నాడన్నారు. దీంతో శ్రీనాథ్ భార్య బెంగళూరు అత్తిబెలె స్టేషన్‌లో తన భర్త కన్పించడం లేదని ఫిర్యాదు చేసింది. దీంతో కర్ణాటక పోలీసులు ప్రభాకర్‌ను అదుపులో తీసుకుని విచారించగా బుకాయించాడన్నారు. చివరకు అతని సెల్‌ఫోన్ కాల్ డేటా పరిశీలించి చిత్తూరుకు చెందిన వ్యక్తిని అదుపులో తీసుకుని విచారించగా హత్య కేసు వెలుగుచూసిందన్నారు. ఆదివారం కర్ణాటక పోలీసులు నిందితులను తీసుకువచ్చి కాలనీలోని ప్రభాకర్ ఇంటినుంచి శ్రీనాథ్ మృతదేహాన్ని వెలికితీశారు. కర్ణాటక పోలీసులకు అర్బన్ సిఐ శంకరయ్య, ఎస్సై బాబులు సహకరించారు. కర్ణాటక పోలీసులు నిందితులను మరలా బెంగళూరుకు తీసుకెళ్లారు.

### విశాఖ సిఐఐ సదస్సుతో

# రూ.13 లక్షల కోట్లు పెట్టుబడులు లక్ష్యం

### యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

### - ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ



మాట్లాడుతున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, మురళీమోహన్

చిత్తూరు, నవంబర్ 16 ప్రభాతవార్త:

విశాఖపట్నంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సిఐఐ భాగస్వామ్య సమ్మిట్‌తో రాష్ట్రానికి 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి, పూతలపట్టు ఎమ్మెల్యేలు పులివర్తినాని, డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్‌లు పేర్కొన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యేలు పులివర్తినాని, డాక్టర్ కలికిరి మురళీమోహన్, జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు సిఆర్ రాజన్‌లు విశాఖలో సిఐఐ భాగస్వామ్య సమ్మిట్ విజయవంతం కావడంపై విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశంలో వీరు మాట్లాడుతూ విశాఖపట్నంలో శుక్ర, శనివారాల్లో జరిగిన సిఐఐ సదస్సు విజయవంతం అయ్యిందని, ఈ సదస్సుతో రాష్ట్ర ప్రగతితో పాటు రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి సాధ్యమవుతుందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం సిఎం నారా చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాయలసీమ, కోస్తా ఆంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సిఎం పనిచేస్తున్నారన్నారు. ఇప్పటికే పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టిన సిఎం రాష్ట్రంను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడానికి పునాదులు వేసి ప్రణాళికా బద్దంగా కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు, 613 ఒప్పందాలు, 16 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే సిఐఐ సదస్సు ముఖ్య ఉద్దేశమన్నారు. విశాఖలో గుగూల్ రాకతో రాష్ట్ర ప్రతిష్ట ప్రపంచ పటంలో నిలిచిందన్నారు. ప్రధాని సరేంద్రమోడి సహకారంతో సిఐఐ సమ్మిట్ విజయవంతం చేసి రాష్ట్ర ప్రతిష్ఠను ఇనుమడింపచేసిన సిఎం చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్, జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్‌లు పాల్గొన్నారు.

# వైభవంగా కల్యాణ వెంకన్న కార్తీక వనభోజన మహోత్సవం





### పార్వేటి మండపానికి పోటెత్తిన భక్త జనం

చంద్రగిరి, నవంబర్ 16 ప్రభాతవార్త:

కార్తీక మాసం సందర్భంగా శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి కార్తీక వన భోజన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులు వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు బంగారు ఆభరణాలతో విశేష అలంకృతులై తిరుచ్చిపై అధిరోహించి మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ భక్తుల గోవింద నామస్మరణలతో ఊరేగింపుగా శ్రీవారిమెట్టు మార్గంలోని పార్వేటి మండపానికి వేంచేశారు. పార్వేటి మండపంలో కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజన సేవ నిర్వహించారు. పాలు, పెరుగు, కొబ్బరి నీళ్ళు, చందనం వంటి వివిధ సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. తదుపరి వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆరణాలతో విశేష అలంకరణ గావించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు పార్వేటి మండపంలో కార్తీక వన భోజనోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నారాయణాచార్యులు మాట్లాడుతూ పరమేశ్వరుడుకి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో ఉసిరి చెట్టు క్రింద భోజనం చేయడం శ్రీ మహావిష్ణువుకు అత్యంత ఇష్టమని అన్నారు. 2013-2014 నుండి టిటిడి కార్తీక దామోదర వనభోజన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆదే ఏడాది నుండి ఇక్కడ కార్తీక వన భోజన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్తీక వనభోజన మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఆలయ అధికారులు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్తీక వనభోజన మహోత్సవంలో అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల అన్నమయ్య సంకీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాథ్, సూపరింటెండెంట్స్ ఈ.రాజ్‌కుమార్, వల్లంశెట్టి రమేష్‌బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈత సరదా ప్రాణాలు తీసిందా!

### మల్లెమడుగు రిజర్వాయర్లో మునిగిపోయి ఇద్దరు మృతి....



రేణిగుంట, నవంబర్ 16 ప్రభాతవార్త

రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ మల్లెమడుగు రిజర్వాయర్ నీటిలో మునిగిపోయి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా... తిరుపతికి చెందిన శేఖర్ ( 32), శివ (35) నరేష్ (36) ఈత కోసం మల్లెమడుగు రిజర్వాయర్ కు వచ్చారు. వీరిలో శివ అనే వ్యక్తికి ఈత రాదు. అతను ముందుగా అతను మల్లెమడుగు లోకి దిగాడు. శివ ఈతరాక మునిగిపోతూ ఉండడాన్ని ఈత తెలిసిన నరేష్ గుర్తించాడు. వెంటనే నీటిలోకి దిగి అతనిని కాపాడే ప్రయత్నం చేశాడు. ఈతరానివాడు ఈత వచ్చిన వాడిని చంపుతాడన్న నానుడి ఇక్కడ నిజమైంది. అతనిని కాపాడ్డానికి వెళ్లిన ఇతను కూడా మునిగిపోయాడు. ఇది గమనించిన శేఖర్ వెంటనే గ్రామస్తులతోపాటు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. గ్రామస్తులు నీట మునిగిన ఇద్దరిని బయటకు తీశారు. అప్పటికే వారు మృతి చెంది ఉన్నారు. అర్బన్ సీఐ జయచంద్ర ఆదిశాల మేరకు ఎస్సై నాగరాజు సిబ్బందితో అక్కడకు చేరుకొని పరిస్థితులను సమీక్షించి మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు.

# స్వర్ణముఖిని తవ్వేస్తాం: తమిళనాడుకు తరలించి కోట్లు దండుకుందాం

### పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో డంపింగ్ యార్డు

**చంద్రగిరి నుంచి నాయుడుపేటలోని బంగాళాఖాతం వరకు ఉన్న స్వర్ణముఖి నదిని ఇసుకాసురులు దోచుకుంటున్నారు. జేబులు నింపుకుంటున్నారు. దొరికినోళ్ళకు దొరికినంత మహాదేవా అని దోచుకుంటున్నారు. విచ్చలవిడిగా డంపింగ్ యార్డు ఏర్పాటు చేసుకొని అక్రమరవాణాకు పాల్పడుతుంటే కూతవేటు దూరంలోని పోలీసులకు కనబడటం లేదనే విమర్శలు బాహాటంగా ఉన్నాయి. స్వర్ణ ముఖి నదికి కడుపు కోత అక్రమార్కులకు కాసుల పంటగా మారింది. నదిని కాపాడాలి భూగర్భజలాలు కాపాడుకోవాలనే చిత్తశుద్ధి ఎవ్వరికీ లేదు.**



శ్రీకాళహస్తికి సమీపంలో ఇసుక డంపింగ్ చేసిన దృశ్యం

తొట్టంబేడు, నవంబర్ 16 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలంలో సువర్ణముఖి నది ఇసుకాసురులకు కాసుల పంట అందిస్తుంది. ఇసుక వ్యాపారం పెట్టుకున్న వారు చూస్తుండగానే లక్షాధికారులౌతున్నారు. చూస్తుండగా కోటీశ్వరులుగా మారుతు న్నారు. తొట్టంబేడు మండలంలోని విరుపాక్ష పురం, కనపర్తి సమీ పం నుంచి ఇసుకను తోడేస్తున్నారు. కొందరు ఇసుకాసురులు ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకొని సువర్ణముఖి నది నుంచి గుట్టుచప్పుడు కాకుండా తరలించుకుంటున్నారు. దానిని ఓ డంపింగ్ యార్డును ఏర్పాటు చేసుకొని అక్కడ నిల్వ చేసుకుంటున్నారు. ఇక్కడకు రావటానికి సంబంధించి కొందరు అధికారపార్టీ నాయకుల అండ ఉందంటూ చెబుతున్నారు. దాంతో అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బాహాటంగా ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని ఐదారు కిలో మీటర్ల దూరంలోని జాతీయ రహదారుల పక్కన నిల్వ చేసుకొని ఇక్కడ నుంచి ఎంతో చక్కగా చెన్నైకు తరలిస్తున్నారు.

**ప్రభుత్వ ఉచితం ఆక్రమార్కులకు వరం:**

కొత్తగా ఇళ్ళు నిర్మించుకుంటున్న వారికి కార్మికులకు పని కల్పించుటకు ఇసుకను ఉచితం అంటూ ప్రకటించారు. ఈ ముసుగులో కొందరు అక్రమార్కులు దందా సాగిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ఏమో ఇసుక ఉచితం అంటున్నారు. కానీ ఇసుక వ్యాపారం సాగుతుంది. ఇసుక ఉచితమే కానీ ట్రాక్టర్‌కు రూ.2500లు వసూలు చేసుకుంటున్నట్లు సమాచారం. ఇక డంపింగ్ యార్డులో నిల్వ చేసిన ఇసుకను రాత్రికి రాత్రి తమిళనాడుకు తరలిస్తే ట్రాక్టర్‌కు రూ.10వేలు కాసుల వర్షం కురిసిస్తుంది. ఇక ఇక్కడ నుంచి చెన్నై చేరే వరకు మార్కెటింగ్ కమిటి చెక్‌పోస్టులుంటాయి. కానీ ఎక్కడిక్కడ 'చెక్ పోస్టు మామూళ్ళు' ముట్ట చెప్పుకుంటూ ముందుకు సాగుతుంటారు. కష్టంలేని వైట్ కాలర్ వ్యాపారం సజావుగా సాగుతుంది. అయితే అదుపు చేయాల్సిన అధికారులు తమకు సంబంధం లేదన్నట్లు ఒకరిపై ఒకరు బాధ్యతలు అంటూ తప్పించుకుంటున్నారు. కానీ ఇక్కడ నుంచి ఇసుక తమిళనాడుకు తరులుతున్నట్లు అదికారులకు తెలుసు నాయకులకు తెలియనిది కాదు. ఎవరికి వారు తమ బాధ్యత కాదంటూ తప్పించుకుంటూ నదిని తోడేస్తున్నారు. భూగర్భ జలాలను అడుగింటచేస్తున్నారు. మరి రాబోవు విపత్తుకు ఎవరు బాధ్యులన్నది ముక్కంటీశునికే ఎరుక.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



– ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

**శాంతిపురం, నవంబర్ 16 ప్రభాతవార్త**

పార్టీ కార్యకర్తలు,నేతలు సమన్వయంతో పనిచేసి స్థానిక ఎన్నికల్లో వందశాతం అభ్యర్థులను గెలిపించుకుని సిఎం చంద్రబాబునాయుడుకు కానుకగా ఇవ్వాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ సూచించారు. ఆదివారం మండలంలోని రాళ్లబూదుగూరు, బండపల్లి, 64 పెద్దూరు పంచాయతీల్లో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఏపార్టీకి లేని కార్యకర్తలు తెదేపాకు ఉన్నారన్నారు. క్రమశిక్షణకు టిడిపి మారుపేరన్నారు. సిఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి ప్రజల్లో తీసుకెళ్లాలని కోరారు. కుప్పం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్య ం శాంతారాం, నేతలు జనార్ధనరెడ్డి, విశ్వనాథ నాయుడు, మణి, గోవిందరాజులు, నాగరాజు, రమేష్, అనసూయ, సుగుణమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

## వేగవంతంగా హైవేవంతెన నిర్మాణం

**బైరెడ్డిపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త**



చెన్నై – బెంగళూరు జాతీయ రహదారికి మధ్యన నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ వ ంతెన నిర్మాణంపూర్తయితే వాహనదారులు, ప్రజలు, రైతులకు ఉపయుక్త కరంగా ఉంటుంది. ఇదే ప్రాంతంలో జాతీయ రహదారుల శాఖ యాభై ఎకరాల్లో అతిథిగృహం నిర్మిస్తోంది.

## గంగినాయనపల్లిలో మంచినీటి సమస్య

**బైరెడ్డిపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త**

మండలంలోని గంగినాయనపల్లి గ్రామంలో వారం రోజులుగా నీటి సమస్య నెలకొందని గ్రామస్తులు తెలిపారు. బోరులో నీరు ఉన్నా మరమ్మత్తుల కారణంగా నీరు రావడం లేదని దీంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ఈ విషయంగా అధికారులు తగు చర్యలు తీసుకుని గ్రామంలో నీటి సమస్య పరిష్కరించాలని కోరారు.

## బొలిరో.. థార్ వాహనం ఢీ.. తప్పిన ప్రమాదం

**కుప్పం, నవంబర్ 16 ప్రభాతవార్త**

స్థానిక పాతపేటచెరువు కట్ట వద్ద జ ంక్షన్ ప్రాంతంలో ఓ బొలిరో వాహనం, థార్ వాహనం ఢీకొన్నాయి. అయితే అందరూ స్వల్పగాయాలతో బయటపడ్డారు. థార్ వాహనం బోల్తా పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు బోల్తా పడ్డ వాహనాన్ని పక్కకు తీయించి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో ఉద్యమకారులకు నివాళి

**నారాయణవనం, నవంబర్ 16 ప్రభాతవార్త :**



58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా ఆదివారం ఉద్యమకారులను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వారి సేవలను స్మరించుకుంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఎంపిడిఓ శ్రీనివాసులు, రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, గ్రంథాలయ అధికారి జీవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన



**నారాయణవనం, నవంబర్ 16 ప్రభాతవార్త :**

మండలంలోని భీమునిచెరువు పంచాయతీ పరిధిలో ఉన్న సరోజమ్మ చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి పుత్తూరు వాకర్స్ అసోషియేషన్ వారిచే మెడికల్ క్యాంపు నిర్వహించగా, ముఖ్య అతిధిగా డాక్టర్ పి రవిరాజు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ శరీరానికి మానసిక ఒత్తిడిని తట్టుకోవడానికి ధ్యానం చాలా అవసరమన్నారు. ప్రతి రోజు నడక వల్ల బీపీ, షుగర్, కోలిస్ట్రాలశ వంటి జబ్బులు దూరమవుతుందన్నారు. ప్రతి రోజు 45 నిమిషాల పాటు నడిస్తే మంచిదన్నారు. అమర హాస్పిటల్ డాక్టర్ అనుదీప్, డాక్టర్ శాంతి, క్యాంపు ఆఫీసర్ హేమకుమార్, పిఆర్ఓ లోకేష్, నారాణాయాద్రి హాస్పిటల్ డాక్టర్ సాయిరాం, పిఆర్ఓ మౌళి, స్టాఫ్ సుగుణ, వాసన్ కేర్ ఐ హాస్పిటల్ డాక్టర్ వెంకటేష్, మంజునాధ్‌లు 250మందికి ఉచిత వైద్య శిభిరం నిర్వహించి మందు మాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో సరోజమ్మ ట్రస్టు నిర్వాహకులు సుకన్య, పుత్తూరు వాకర్స్ కోనేటి రవిరాజు, బి బాబు, రామమ్మోన్‌వర్మ, చంద్రబాబు, ద్యాన మందిరం సిబ్బంది విజయలక్ష్మీ, సునంద, సుబ్రమణ్యం, మదన, సుజాత వరలక్ష్మీ, నాగరాజు, శంకర్‌నాయుడు, శ్రీరాములు, శివ, వెంకటేష్, మురగమ్మ, రోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### నారాయణ కళాశాలలో క్రీడల్లో

## సింధు భవన్ విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి విద్య, నవంబర్ 16 ప్రభాతవార్త:**

తిరుపతి శ్రీనివాస మంగాపురం రైల్వే గేట్ సమీపంలో ఉన్నటువంటి నారాయణ కళాశాల కేంద్రమైన సింధు భవన్ లోని ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న బాలికలు ఏడు రకాల క్రీడల పోటీలలో తమ అత్యుత్తమ ప్రతిభను చాటారు. నిరంతరం విద్యార్థులు జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్, నీట్, ఎంసెట్ వంటి జాతీయ, రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల్లో నిరంతరం తలమునకలై ఒత్తిడి గురవుతున్న అమ్మాయిలకు ఆటవిడుపుగా ఏడు రకాల క్రీడా పోటీలను నిర్వహించారు.క్యాంపస్‌లో ఆడిన 7 ఆటల పోటీలలో సింధు భవనంలోని కళాశాల అమ్మాయిలు 5 ప్రధాన విజయాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సాధనకు చాలా తక్కువ సమయం ఉన్నప్పటికీ, వీరు బలాన్ని, దృఢ సంకల్పాన్ని నిరూపించుకున్నారు. 1214 శాఖలతో పోటీ పడి, మీరు ధైర్యంగా నిలిచారు. 12 శాఖలు పాల్గొన్న కబడ్డీ పోటీలలో రన్నర్లు గా నిలిచారు. 13శాఖలు పాల్గొన్న ఖోఖో పోటీలలో రన్నర్స్, 14 శాఖలు పాల్గొన్న త్రోబాల్ పోటీలలో రన్నర్లు గా నిలిచారు. 12 శాఖలు పాల్గొన్న టెన్నికాయిట్ ఆటలలో రన్నర్స్ గా, 14 శాఖలు పాల్గొన్న పరుగు పందెంలో 2వ స్థానం సాధించారు. తక్కువ సాధన ఎక్కువ అంకితభావం అందుకే మీరు గెలిచారని ఆమె పేర్కొన్నారు. మా బ్రాంచ్ ని ప్రకాశింపజేసినందుకు మీ అమ్మాయిలు చాలా గర్వంగా ఉందన్నారు. బాలురు,బాలికలు కలిపి 18 శాఖలలో మరో గర్వకారణమైన క్షణం, సింధు భవన్ అత్యధిక కప్పులను గెలుచుకుందన్నారు.క్రీడాకారులలో చిరపు కీర్తి ప్రియ,భవ్య,జాహ్నవి, వైష్ణవి, తుషార, షర్మిల, తదితరులను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఏవో అభినందించారు.

## నేడు పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**చిత్తూరు, నవంబర్ 16 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సోమవారం ఉదయం 10.30 గంటలకు చిత్తూరు జిల్లా పాత పోలీసు కార్యాలయంలో పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తుషార్ డూడి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంను జిల్లా నలుమూలల వున్న ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవవాలని ఆయన కోరారు.

## పలమనేరులో 28న జిల్లా సిఐటియు మహాసభలు

**చిత్తూరుహెల్త్, నవంబర్ 16 ప్రభాతవార్త:** ఈ నెల 28వ తేదీన జిల్లా సిఐటియు మహాసభలు పలమనేరులో నిర్వహించనున్నట్లు రాష్ట్ర సిఐటియు కార్యదర్శి ఆర్‌వి నరసింహారావు తెలిపారు. చిత్తూరులో ఆదివారం జరిగిన సిఐటియు సమావేశానికి హాజరైన ఆర్‌వి నరసింహారావు మాట్లాడుతూ పలమనేరులో 28వ తేదీ నుండి రెండు రోజుల పాటు సిఐటియు మహాసభలు జరుగుతాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు నిరంతరం పోరాడుతోందన్నారు. అలాగే డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో ఆల్ ఇండియా మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలను సైతం జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలోజిల్లాసిఐటియునాయకుడుసురేంద్ర, షకీలా, గంగా, పెరుమాళ్, భువన తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**చిత్తూరు, నవంబర్ 16 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలు పరిశీలించి పరిష్కరించడానికి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరు హాజరు కావాలని, అలాగే నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలు పక్కాగా నిర్వమించి ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు.

## 25న జిల్లా ఎఐటియుసి సర్వసభ్య సమావేశం

**చిత్తూరు, నవంబర్ 16 ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రం చిత్తూరులో ఈ నెల 25వ తేదీన జిల్లా ఎఐటియుసి సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కోదండయ్య పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా ఎఐటియుసి అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం జిల్లా ఎఐటియుసి నాయకురాలు కె.ప్రభావతి అధ్యక్షతన ఆదివారం చిత్తూరులో జరిగింది. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు మాట్లాడుడూ కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక, ఉద్యోగ వర్గాలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎఐటియుసి సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగసుబ్బయ్య ముఖ్య అతిధులుగా హాజరు కానున్నారన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

– కడ పి.డి. వికాస్ మర్మత్

**కుప్పం, నవంబర్ 16 ప్రభాతవార్త** నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కార్యక్రమంను సోమవారం కుప్పం మండల కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కడ పి.డి. వికాస్ మర్మత్ తెలిపారు. ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 1గంటదాకా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలనుంచి నేరుగా వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డిఎస్సీకి ఎంపికైన ఉపాధ్యాయులకు సన్మానం

**కుప్పం, నవంబర్ 16 ప్రభాతవార్త**



58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా ఆదివారం పిల్ల లకు చదవడం నాకిష్టం పోటీలు నిర్వహించారు. అనంతరం డిఎస్సీ 2025లో విజయం సాధించిన ఐదుమంది ఉపాధ్యాయులు మురుగేష్, సి ంగారవేలు, పూజ, మానస, ఆనంద్‌లను కుప్పం గ్ర ంథాలయ శాఖ అధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, పార్టీ విస్తరణకమిటీ సభ్యుడు మంజు,గ్రంథాలయ అధికారిణి సత్యవాణి, కనకవల్లి పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్లకు 44మంది ఎంపిక

**కుప్పం, నవంబర్ 16 ప్రభాతవార్త**



సాయిమాతా సేవా ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థచే శంకర కంటి ఆస్పత్రి అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంకువిశేష స్పందన లభించింది. సుమారు రెండు వ ందలమంది శిబిరంకు హాజరు కాగా వైద్యులు పరీక్షలు నిర్వహించి వారిలో నలభై నాలుగు మందిని ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు, వైద్య సిబ్బంది శివ, ప్రకాష్, వీరభ ద్రప్ప పాల్గొన్నారు.

## చీకటిపల్లి వైకాపా నూతన కార్యవర్గం ఎన్నిక

**గుడుపల్లె, నవంబర్ 16 ప్రభాతవార్త**



మండలంలోని చీకటిపల్లి గ్రామ పంచాయతీ వైకాపా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ అధ్యక్షుడిగా మంజప్ప, ఉపాధ్యక్షులుగా నాగభూషణం, గజే ంద్ర, బాలకృష్ణ, యూత్ అధ్యక్షుడిగా రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా ఆదర్శ్‌లను ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా చంద్రప్ప గౌడు, మునిరత్నం, రవ్వప్ప, ఎల్లప్ప, రవిచంద్ర, కార్యదరు ్శలుగా ఎల్లప్ప, సురేష్, గురుమూర్తి, మురుగేష్,చంద్రశేఖర్‌తో పాటు ఇతర విభాగా లను ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ రామకృష్ణ,జడి ్పటిసి కృష్ణమూర్తి, వైస్ సర్పంచ్ సుబ్రమణ్యం, నేతలు మల్లికార్జున, ఎ.వెంకటేష్, వేణు, సోము, కృష్ణప్ప పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాల ఢీ

**రొంపిచేర్ల, నవంబర్ 16, ప్రభాతవార్త:**



రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరికి కాలు విరిగి గాయపడిన సంఘటన బెంగళూరు తిరుపతి హైవే రోడ్‌లోని పెద్ద గొట్టిగల్లు పంచాయితీ బోణం వారి పల్లి దగ్గర ఆదివారం సాయంత్రం జరిగింది. రొంపిచర్లకు చెందిన లతీఫ్ పీలేరులో భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆదివారం పని ముగించుకుని తిరిగి ద్విచక్ర వాహనంలో స్వగ్రామమైన రొంపిచర్లకు వెళుతుండగా రొంపిచర్లకు చెందిన జవహర్ బోణం వారిపల్లి దగ్గర రాంగ్ రూట్లో ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో లతీఫ్ ఎడమ కాలు విరిగి తీవ్ర రక్తస్రావం అయింది. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో వారు చికిత్స కోసం పీలేరు ప్రభుత్వ తరలించారు. రొంపిచర్ల హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పలకరింపులు.. పరామర్శలు.. ఓదార్పులు..

**కల్లూరు, నవంబర్ 16, ప్రభాతవార్త** అధికారమైన, ప్రతిపక్షమైన తనను నమ్ముకున్న వారిని సంతోషంలో పలకరించడం ఆపదలో పరామర్శించడం ఓదార్చడం ఆ పెద్దాయన నైజం. ఆయనే తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ సృష్టించుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్తూరు జిల్లా. పులిచెర్ల మండలంలో ఆదివారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విస్తృతంగా పర్యటించారు. 106 రామిరెడ్డి గారి పల్లెలో శివ శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పలకరించారు. ఇటీవల మృతి



చెందిన. చెన్నుపాటి వారి పల్లెలో భాస్కర్ శెట్టి కుటుంబాన్ని కల్లూరులో హోటల్ హైదర్ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## స్వాతంత్ర్యోద్యమంలో గ్రంధాలయాలది కీలక పాత్ర

**చౌడేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త**



స్వాతంత్ర్యోద్యమంలో గ్రంధాలయాలు కీలక పాత్ర పోషించాయని పలువురు వక్తలన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న అయంక వెంకట్రమణయ్య, గాడిచర్ల హరిస ర్వోత్తమరావు, పాతూరు నాగభూషణం, ఎస్ఆర్. రంగనాథంల చరిత్రను విద్యార్థులకు వివరించారు. జ్ఞానసముపార్జనా నిలయాలు గ్రంథాలయాలని వివ రించారు. ఎస్సీ బాలుర వసతిగృహ వార్డన్ సురేష్, గ్రంథాలయాధికారి సోమశేఖర్, విద్యార్థులు, స్థానిక పాఠకులు పాల్గొన్నారు.

## వర్గీకరణను రద్దు పరచేవరకు ఉద్యమిస్తాం : ఎంఎంనాడు

**చౌడేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకర ణను రద్దు పరచేంత వరకు ఉద్యమిస్తామని మాలమ హానాడు మండలాధ్యక్షుడు కొత్తపల్లి మణి అన్నారు. ఆదివారం అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరిగే మాలమహానాడు రాష్ట్ర మహాసభలకు మండలం నుంచి అధిక సంఖ్యలో దళితులు తరలి వెళ్ళారు. దళితులందరూ ఐక్యంగా పోరాడితే కానీ ఎస్సీ వర్గ కరణ రద్దు కాదనీ, ప్రతి ఒక్కరూ ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. మాలమహానాడు అండగా పోరాటాలు కొనసాగుతాయన్నారు. అనంతరం మాలమహానాడు నేతృత్వంలో పలువురు మదనపల్లి మహాసభలకు తరలివెళ్ళారు. నాయకులు రెడ్డిప్రసాద్, వేణుగోపాల్, వాటర్‌వాష్ మణి, గుట్టరెడ్డిశేఖర్, సొరకాయల సురేష్ తదితరులు వెళ్ళిన వారిలో వున్నారు.



## పెద్దయల్లకుంట్లలో కేబుల్‌వైరు చోరీ

**చౌడేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త**



పెద్దయల్లకుంట్లకు సమీపంలోని వ్యవసాయ బోరుకు సంబంధించిన కేబుల్‌వైరు చోరీ జరిగింది. బాధిత రైతు కథనం మేరకు...మండలంలోని పంచాయతీ కేంద్రం పెద్దయల్లకుంట్లకు చెందిన నాగరాజుకు చౌడేపల్లి–పుంగనూరు ప్రధాన రహదారికి పక్కనే వ్యవసాయ బోరు వుంది. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మోటారుకున్న కేబుల్ వైరును దొంగలించుకొని వెళ్ళారని రైతు వాపోయాడు. ఈమేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రైతు నాగరాజ తెలిపాడు.

## జాతీయ పత్రిక దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన గుంటూరు మురళి



**పూతలపట్టు, నవంబర్ 16, ప్రభాతవార్త** ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటూరు మురళి అన్నారు. జాతీయ పత్రిక దినోత్స వం సందర్భంగా మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా నీస్వార్థంగా ప్రజా గళాన్ని తమ కలంతో ప్రపంచానికి వినిపిస్తున్న ప్రజలకు ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తున్న సమాజంలోని ఆర్థిక రాజకీయ సామాజిక తదితర అన్ని వర్గాల అంశాల నిపక్ష పాతంగా సమన్వయం చేస్తూ మంచి చెడులను ఎత్తిచూపి ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోరుకునే పాత్రికేయమిత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## టిడిపి మండల అధ్యక్షుడిగా తాళ్లూరు శివ ప్రమాణస్వీకారం

**పాలసముద్రం: నవంబర్ 16 ప్రభాతవార్త**



మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి కోసం గత కొన్ని నెలలుగా ఇద్దరు వ్యక్తుల మధ్య పోటాపోటీ నెలకొన్నది. ఒకరు ఎమ్మెల్యే అభ్యర్థి ఒకరు రాష్ట్ర పదవి కలిగిన నాయకుడి అనుచరుడు ఈ ఇద్దరి మధ్య కొన్ని నెలలుగా మండల అధ్యక్ష పదవి దోబూచు లాడింది. ఏట్టికేలకు ఆ పదవి శివాను వరించింది. ఇతను గతంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పార్టీ గెలవడానికి మండలంలో కీలక వ్యక్తిగా వ్యవహరించారు. కరోనా కష్ట కాలంలో తన వంతుగా మండల ప్రజల కు సహాయ సహకారాలు అందిస్తూ మండల పార్టీ నాయకులతో సన్నిహిత సంబంధం పెట్టుకొని ప్రజల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నారు. మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియామకం కావడంతో ఆదివారం 500 మందితో వెళ్లి ఎమ్మెల్యే సమక్షంలో పెనుమూరు మార్కె టింగ్ కమిటీ యార్డులో ప్రమాణ స్వీకారం చేశాడు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను నాకు అప్పగించినందుకు ఆజన్మాంతరం ఎమ్మెల్యే కు రుణపడి ఉంటానని తెలిపాడు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ అయిన డాక్టర్ థామస్ మరియు ఆరు మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సకాలంలో సిపిఆర్ చేస్తే ఆయుష్షు పెంచవచ్చు

**పుంగనూరు, నవంబర్ 16 ప్రభాతవార్త**



గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సరైన సమయంలో సిపిఆర్ చేయడం వల్ల ఆ వ్యక్తికి మరింత ఆయుష్షు ఇవ్వవచ్చని తిరుపతి స్విమ్స్ సిపిఆర్ ప్రముఖులు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారము రోటరీ క్లబ్ పుంగనూరు అధ్యక్ష కార్యదర్శులు నాన బాల గణేష్, సి ఎస్ రాజారెడ్డి ఆధ్వర్యంలో సిపిఆర్ పై డాక్టర్లకు వైద్య బృందాలకు ప్రజలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనేక కారణాలతో, అనేక వ్యసనాలతో, మానసిక ఒత్తిడితో గుండె నొప్పి కారణంగా వ్యక్తులు వెంటనే చనిపోవడం జరుగుతుందని, అలాంటివారిని సి పి ఆర్ పద్ధతి ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని ఈ శిక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ రోటరీ క్లబ్ సభ్యులు డాక్టర్ విజయ కుమారి, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శరణ్ కుమా,ర్ డాక్టర్ జాన్, అనిల్ కుమార్, అసిస్టెంట్ గవర్నర్ భాస్కర్, జెట్టి, ముని రాజా, ఆవుల హరిప్రసాద్, భాస్కర్ రెడ్డి, మానవతా సంస్థ సభ్యులు ఏసి నారాయణరెడ్డి,నరసింహారె,డ్డి మార్లపల్లిహరినాథ్‌రెడ్డి,బిక్కావిజయ్‌కుమార్,భార్గవ్‌అగ్నిమాపక సిబ్బంది పోలీసు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయానికి గడ్డి కత్తిరించే యంత్రం విరాళం

**కాణిపాకం, నవంబర్ 16 ప్రభాతవార్త:**



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం గోశాలకు ఓ భక్తుడు గడ్డి కత్తిరించే యంత్రంను ఆదివారం విరాళంగా అందజేశారు. వేగివాడ, ఏలూరుకు చెందిన మాధవి కుటుంబసభ్యులు సుమారు 50 వేల రూపా యలు విలువగల గ్రాస్ కటింగ్ మిషన్ (గడ్డి కత్తిరించే యం త్రం)ను వి ం ా ళ ం ా అందజేశారు.ఈయంత్రాన్ని దాత కుటుంబసభ్యులతో కలసి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్‌కు అందజేశారు. ఈయంత్రాన్ని దేవస్థానం గోశాలలో ఈఓ కె.పెంచల కిషోర్ పూజలు చేసి ప్రారంభించారు.ఆలయ ఏఈఓ ధనుంజయ, గోశాల ఇన్‌చార్జి రవి పాల్గొన్నారు.

## వరద బాధితులకు తెలుగుదేశం భోజనం సరఫరా



**శ్రీకాళహస్తి, నవంబర్ 16 ప్రభాతవార్త**

శ్రీకాళహస్తికి పొరుగున ఉన్న కెవిబిపురం మండలం ఒళ్ళూరు, కళత్తూరులో రాయల్ చెరువు ఆనకట్ట తెగి నష్టపోయి కుదుట పడని గ్రామాల్లో ఆదివారం శ్రీకాళహస్తి తెలుగుదేశం భోజనం సరఫరా చేసారు. పాతపాళెం, కళత్తూరు అరుంధతి వాడలోని 800 కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ సారధ్యంలో భోజనం అందించారు. చెరువు కట్ట తెగటంతో వెయ్యి కుటుంబాలు వీధిన పడ్డాయి. వారిని ఆదుకొనుటకు ప్రభుత్వం వెంటకే స్పందించింది. నేటికి అక్కడ జన జీవనం కుదుట పడలేదు. మూగజీవాలు ప్రాణాలు వదిలాయి. మానవీయ కోణంలో ఆదివారం సహాయం అందించారు. ఈ కార్యక్రమాల్లో అనిల్‌రెడ్డి, మధు, మహేష్, రాకేష్, వివేక్, కంఠా సుబ్బు, తుమ్మా బాల, జాజాల మురళి, నవీన్ తదితరులు పాల్గొని అన్నదానం నిర్వహించారు

## దేశం నాయకుల పేర గుడిమల్లంలో పూజలు



**శ్రీకాళహస్తిరూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త**

కార్తీక మాసం సందర్భంగా ఏర్పేడు మండలం గుడి మల్లం ఆలయంలో వెలసిన పరశురామేశ్వరుని సన్నిధిలో ఆదివారం తెలుగుదేశం నాయకులు పూజలు జరిపించారు. సిఐఐ పెట్టుబడుల సదస్సు విజయవంతం అయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ మంత్రి నారాలోకేష్, ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణల కృషి ఫలించిన సందర్భంగా స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు అర్చనలు జరిపించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి సారధ్యంలో సంబరాలు జరుపుకున్నారు. పూజలు జరిపించారు. రాష్ట్రాభివృద్ధియే లక్ష్యంగా పని చేస్తున్న కూటమి టీం పేర పూజలు జరిపించారు. ఆయనతో పాటు సింగిల్ విండో అధ్యక్షులు మహేష్‌రెడ్డి, మండల పార్టీ నాయకులు సదా శంకర్‌నాయుడు, సోమశేఖర్‌యాదవ్ తదితరులు హాజరు కాగా వారికి ఆలయ ఇఓ రామచంద్రారెడ్డి, వేదపండితులు వంశీలు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించారు.

## కార్మికులకు వేతన చట్టం అమలు చేయాలి!

ఏఎఫ్‌టియు రాష్ట్రనాయకుడు మీరయ్య



**శ్రీకాళహస్తి, నవంబర్ 16 ప్రభాతవార్త** సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పరిశ్రమల్లోని కార్మికులకు వేతన చట్టంను అమలు చేసి న్యాయం చేయాలని ఆదివారం జరిగిన సమావేశంలంట. ఎఎఫ్‌టియు రాష్ట్ర నేత మీరయ్య పిలుపు నిచ్చారు. పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ గోడపత్రికలను ఆవిష్కరించిన మీరయ్య మాట్లాడుతూ వచ్చేనెల 8,9 తేదుల్లో గుంటూరులో మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. కార్మీకులకు ఎటువంటి ప్రయోజనం లేని 4లేబర్ కోడ్‌లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని పిలుపు నిచ్చారు. ఎపిడిడిసిఎల్ తాత్కాలిక ఉద్యోగులకు సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం కనీ వేతనాలను అమలు జరపాలన్నారు. వారికి వైద్యభీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. దీర్ఘకాలికంగా పని చేస్తున్న కార్మికులను పర్మింట్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో తిరుపతిజిల్లా నాయకులు విసి వెంకటయ్య, కోగిల ధర్మయ్య, సి. భవాస్కరయ్య, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

## లోటుపాట్లను నా దృష్టికి తీసుకురండి: అభివృద్ధిలో సహకరించండి




**శ్రీకాళహస్తి, నవంబర్ 16 ప్రభాతవార్త**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో లోటు పాట్లను తన దృష్టికి తీసుకు వస్తే వవెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో గెట్ టు గెదర్‌ను ఏర్పాటు చేసారు. ఆయన చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి సారిగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పదవికి కొత్త అని అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొన్ని తప్పిదాలను గుర్తించామన్నారు. ఆలయంలో దళారి వ్యవస్థను రూపుమాపుటకు స్థానిక శాసనసభ్యుని సూచనలతో చర్చలు తీసుకుంటామన్నారు. ఇక్కడకు వచ్చే భక్తులకు సుదర్శనం ఏర్పాటుకు తాను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కాగా ఫిబ్రవరిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అధికారులు రూపొందిస్తున్న ప్రణాళికలను పరిశీలిస్తున్నామని తెలిపారు. శాసనసభ్యుని సూచనలతో భక్తుల సదుపాయాలపై దృష్టి సారిస్తామన్నారు. ఇప్పటికే ఆలయం తరఫున అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షిస్తున్నామన్నారు. కాగా ఈ నెల 19న నిర్వహిస్తున్న స్వర్ణమ్మహారతులకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. జనసేన పార్టీకి చెందిన కుమార్, గరికపాటి చంద్ర, జయప్రకాష్, మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో హైదరాబాదు పోలీస్ కమిషనర్

**శ్రీకాళహస్తి, నవంబర్ 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఆదివారం కార్తీక మాసం సందర్భంగా హైదరాబాదుకు చెందిన పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ కుటుంబసభ్యులతో విచ్చేసారు. వారికి దక్షిణ



గోపురం వద్ద ఆలయాధికారులు కొట్టె సాయి ప్రసాద్ వేదపండితులతో స్వాగతం పలికారు. సజ్జనార్ ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరగా చైర్మెన్ ఆలయాధికారులతో చర్చించి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. పూజల అనంతరం అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఏర్పాట్లును ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి ఎపిఆర్ఓ రవిలు పర్యవేక్షించారు.

## నామాల కాలువలో వనభోజన మహోత్సవం

**రామచంద్రాపురం, నవంబర్ 16 ప్రభాతవార్త:**

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నెనూ న్రు సమీపంలోని నామాల కాలువలో ఆదివారం వనభోజన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కాలువ గట్టుపై వెలసియున్న శ్రీవెంకటేశ్వర స్వామి వారి మూలవిరాట్‌కు కృష్ణమాచారి వివిధ రకాల సుగంధపరిమళ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ వనభోజన మహోత్సవానికి పరిసర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఓటరు యజమాని .. నాయకుడు సేవకుడు

బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్

**చంద్రగిరి, నవంబర్ 16 ప్రభాతవార్త:**




ప్రజాస్వామ్య పాలనలో ఓటరు ఎప్పుదూ యజమానిగా వుండాలనీ, నాయకుడు ఎల్లప్పుడూ ప్రజలకు సేవకుడుగా వుండాలని బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ అన్నారు. స్థానిక టవర్ క్లాక్ వద్ద ఆదివారం పల్లె పల్లెకు బిఎస్‌పి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహు జనులకు అధికారం సాధించడమే బహుజన సమాజ్ పార్టీ లక్ష్యమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మేనిఫెస్టోగా తీసుకున్న ఏకైక పార్టీ బిఎస్పీ అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పార్టీ బలోపేతానికి పల్లె పల్లెకు బిఎస్పీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు తాటిమాకుల పుణ్యమూర్తి, బిఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి పూరిముట్ల బాబు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కె.రవి, నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు పాముల జయదేవ్, ప్రధాన కార్యదర్శి లోకేష్, జిల్లా సలహాదారుడు మార్కండేయులు, నాయకులు కుమార్, శివాజీ. చింతమాకుల రెడ్డెప్ప, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వైకాపా కార్యకర్తకు గాయాలు

**శ్రీకాళహస్తి, నవంబర్ 16 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన 34వ వార్డుకు చెందిన సున్నపు రాజశేఖర్‌రెడ్డికి గుర్తుతెలియని వాహన ఢీకొంది. రాజశేఖర్‌రెడ్డి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆతన్ని ఆదివారం రాత్రి మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పరామర్శించారు. పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేస్తూ కార్యక్రమాలను ఆచరిస్తున్న రాజశేఖర్‌రెడ్డిని గుర్తుతెలియని వాహనం ఢీకొందని వివరించారు. రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. మాజీ ఎంఎల్ఏతో పాటు మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సురేష్, మల్లెంబాకం మునికృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి జగదీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చైన్‌స్నాకర్స్ ఉన్నారు జాగ్రత్త:

**శ్రీకాళహస్తి, నవంబర్ 16 ప్రభాతవార్త**

శ్రీకాళహస్తి పానగల్, శ్రీరామ్‌నగర్ కాలనీలో ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఈ రెండు ప్రాంతాల్లో పోలీసులు గట్టి గస్తీ నిర్వహిస్తున్నా దొంగలు తమ ప్రతిభను చూపుతున్నారు. ఆదివారం సాయంత్రం సుమారు నాలుగున్నర గంటల ప్రాంతంలో ఇద్దరు యువకులు మోటర్‌సైకిల్‌పై ఒకరు హెల్మెట్ ధరించి ఉన్నారు మరొకరు ముఖానికి మాస్క్ ధరించి ఉన్నారు. అప్పాచి వాహనంలో వచ్చి ఓ మహిళ మెడలోని నగలను కత్తిరించటానికి ప్రయత్నించినట్లు సమాచారం. వారు పానగల్‌లోని ఎన్‌టిఆర్ పార్కు వద్ద తిరుపతి వైపు వెళుతున్నట్లు సమాచారం. ఎక్కడైనా గుర్తిస్తే కమాండ్ కంట్రోల్‌కు సమాచారం అందించాలని కోరారు.

## నీళ్ళు రాని కుళాయిలు:తిప్పలు పడుతున్న ప్రజలు

**శ్రీకాళహస్తి, నవంబర్ 16 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని నిరుపేదల దాహాన్ని తీర్చే మంచి నీటి కొళాయిలు మౌనం వహిస్తున్నాయి. ఒక నాడు మున్సిపల్ నీటినే వాడుకునే ప్రజలు నేడు ఇంటింటికి బోర్లు వేసుకున్నారు. అయితే ఆర్థిక స్థోమత లేని నిరుపేదలు ఇప్పటికీ మున్సిపల్ నీటినే వాడుకుంటున్నారు. ఒక నాడు స్వర్ణముఖి నీటిపైనే ఆధారపడిన పట్టణ ప్రజల దాహార్తిని తెలుగుగంగ తీర్చుతుంది. ఈ నేపథ్యంలో పట్టణంలోని న్యాయస్థానాల సముదాయం పక్కనే గజేంద్ర నగర్ ఉంది. ఇక్కడి ప్రజలు మున్సిపల్ కొళాయిల్లోని నీటినే ఉపయోగిస్తున్నారు. ఇక్కడ 20రోజులుగా కొళాయిలో నీరు రావటం లేదు. కారణం తెలియదు. 20రోజులుగా నీరు రాకుంటే ఎలా బతకాలని వాపోతున్నారు. ఆర్ఓ ప్లాంట్స్ నుంచి నీటిని తీసుకోవాలంటే20లీటర్ల క్యాన్ రూ.15లు. తమ సంపాదనలో నీటికి రోజూ రూ.200లు ఎలా కేటాయించగలమని వాపోతున్నారు. ఈ సమస్యను ప్రజలు స్వచ్ఛభారత్ సిబ్బందికి ఫిర్యాదు చేసామని కానీ వారు పట్టించుకోలేదన్నారు. మున్సిపాలిటిలోని సంబంధిత ఇంజనీరింగ్ విభాగానికి తెలిపితే చూస్తాంలే అంటూ దాటవేసారని మహిళలు వివరించారు.

## 20న శుకబ్రహ్మాశ్రమంలో కార్తీక వనభోజనాలు

**శ్రీకాళహస్తి, నవంబర్ 16 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తీశ్వర క్షేత్ర పరిరక్షణ సమితి సారధ్యంలో ఈ నెల 20న శుకబ్రహ్మాశ్రమంలోని వనంలో కార్తీక వనభోజనం ఏర్పాటు చేయుటకు నిర్ణయించినట్లు అధ్యక్షుడు పురుషోత్తం గౌడ్ వివరించారు. సమితి సమావేశం సరస్వతి శిశుమందిర్‌లో జరిగినట్లు వివరించారు. కార్తీక మాసం అంటే ఎంతో ప్రాశస్త్యం ఉందన్నారు. ఈ సందర్భంగా వనభోజనాలు ఉసిరి చెట్టుకింద భోజనాలు చేసే సంప్రదాయం ఉందన్నారు. ఈ నేపధనయంలో ఈ ఏడాది కార్తీక వనభోజనాల కార్యక్రమాలను ఈ నెల 20శుక్రవారం శుకబ్రహ్మాశ్రమ ఆవరణలో నిర్వహించుటకు కమిటి తీర్మానించింది. ఈ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు పి. రమేష్, ప్రధాన కార్యదర్శి బూడిదవాకం వెంకయ్య, సభ్యులు భక్తవత్సలం, పరమేశ్వరయ్య, వెంకటస్వామి యాదవ్, శివప్రసాద్, వెంకటరమణయ్య, సుబ్రమణ్యంరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి,, రాజారెడ్డి, చెంగారెడ్డి, మునీశ్వరయ్య, ఉమాసింగ్ తదితరులు పాల్గొన్నారు

## శివయ్య సేవలో సమాచారశాఖ కమిషనర్

**శ్రీకాళహస్తి, నవంబర్ 16 ప్రభాతవార్త**



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పంచభూత లింగాల్లో వాయులిం గేశ్వరుని ఆదివారం ప్రచార శాఖ కమిషనర్ కృష్ణతేజ కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. ఆయనకు దక్షిణ గోపురం వద్ద చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అం తరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలతో పాటు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయంలో ఏర్పాట్లును టెంపుల్ ఇన్సె పెక్టర్ వెంకట స్వామి పర్యవేక్షించారు.

## దివ్యాంగులకు హెల్పింగ్ హ్యాండ్స్

**శ్రీకాళహస్తి, నవంబర్ 16 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తిలోని హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛందసేవా సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం దివ్యాంగులకు నెలకు సరిపడ్డ నిత్యావసర సరకులును డివైయస్‌పి నరసింహామూర్తి ద్వారా అందించారు. 167 నెలలుగా ఈ స్వచ్ఛంద సేవా సంస్థ ఎవరి వద్ద విరాళాలు స్వీకరించక స్వచ్ఛంగా సంస్థ వ్యవస్థాపకులు మునీర్‌బాషా సేవలందిస్తున్నారు. తన సంపాదనలో కొంత నిరుపేదలు, దివ్యాంగులకు అందించాలనే లక్ష్యంతో ప్రతి నెల 60 మందికి సహాయం అందిస్తున్నారు. ఆదివారం ముఖ్యఅతిధిగా వచ్చిన డిఐయస్‌పి నరసింహామూర్తి మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలంటే వారి పని తీరును తాను గమనించానని కానీ హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అనిర్వచనీయం అన్నారు. పేద వారికి అందులో దివ్యాంగులను గుర్తించి అలుపెరగక అందిస్తున్న మునీర్‌బాషా సేవలను కొనియాడారు. నిత్యావసర సరకులనే కాకుండా కొంత నగదు కూడా ఇవ్వటం మునీర్ సేవా నిరతికి నిదర్శనం ఎదుటి వారికి మార్గదర్శకం కావాలన్నారు. మునీర్‌బాషా, సభ్యులు గుమ్మళ్ళ రాజేశ్వరరావు, గరికపాటి రమేష్‌బాబు, బాబా ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## నారాలోకేష్‌కు శివయ్య ప్రసాదాలు



**తొట్టంబేడు, నవంబర్ 16 ప్రభాతవార్త** రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడుపుతున్న యువ నాయకుడు జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి యువనేత రాష్ట్ర ఐటి మరియు ఉన్నత విద్యాశాఖామాత్యులు నారాలోకేష్‌కు రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి వాయులింగేశ్వరుని తీర్థ ప్రసాదాలను అందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు దాటిన సందర్భంగా అభివృద్ధి, సంక్షేమం అనే రెండు కళ్ళుగా ప్రగతి సాధించారన్నారు.

# తిరుపతి డివిజన్

## క్రీడాకారులు హితేష్, దేవి శ్రీ ప్రసాద్‌లకు

శుభాకాంక్షలు తెలియజేసిన శాప్ చైర్మన్



**తిరుపతి క్రీడ, నవంబర్ 16, ప్రభాతవార్త** రానున్న 68వ జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన తిరుపతి చెందిన షూటర్ పలినాట్ హితేష్, ఈ సందర్భంగా శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శాప్ చైర్మన్ శ్రీ అనిమిని రవి నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, వచ్చే నెల 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన జాతీయ స్కేటర్ దేవి శ్రీ ప్రసాద్ కూడా శాప్ చైర్మన్ రవి నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఇరువురు ఆటగాళ్ల అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణం అవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఎస్‌డిఓ శశిధర్ పాల్గొన్నారు.

## టీచరు మంచి మనసు..!

**కేవీబీ పురం, నవంబరు 16 ప్రభాతవార్త:**



ఆయన వద్ద అక్షరాలు నేర్చుకున్న వారు ఆపదలో ఉన్నారని తెలుసుకుని ఆ గురువు గారి గుండె తరుక్కుపోయింది. అప్పుడు అక్షరాలు నేర్చుకున్న వారిని మళ్లీ అక్కున చేర్చుకోవాలన్న ఆలోచనతో తన బిడ్డలతో సమానమైన పాత విద్యార్థులకు టక్కున సాయం అందించారు. 90 మంది విద్యార్థుల్లో ఒక్కో విద్యార్థికి సుమారు రూ.2500లు విలువైన నిత్యావసరాలను అందించి గురువు ప్రేమకు అర్థం చెప్పాడు ఉపాధ్యాయుడు కుమార్ మోహన్‌రావు. ఎస్ఎంఆర్ ఫౌండేషన్ వారిచే కళత్తూరు, పాతపాళెం అరుంధతివాడలోని 90 మంది పూర్వ విద్యార్థులకు నిత్యావసర వస్తువులు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంఆర్ అధినేత కుమార్ మోహన్‌రావు, వారి పూర్వ విద్యార్థులు అనిల్, వెంకయ్య బాబు, మణి, వి.మునిశేఖర్, ప్రసాద్, సి.మునిశేఖర్, తిరుమలరావు, మనోజ్, చెంచయ్య, సతీష్, కృష్ణారావు, నీరజ్, సేవా ఆక్సిజన్ ఫౌండేషన్ సభ్యులు గుర్రప్ప, భాగ్యరాజ్ పాల్గొన్నారు.

## శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో పడికట్ల పూజ

**పుత్తూరు రూరల్, నవంబరు 16 ప్రభాతవార్త:**



పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయ ప్రాంతంలో ఉన్న శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా పడికట్ల పూజ కార్యక్రమం ప్రారంభించారు. ఉదయం ఆలయంలోని వినాయక స్వామికి సుబ్రహ్మణ్య స్వామికి, అయ్యప్ప స్వామికి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. సాయంత్రం ఆలయంలో 18 పడికట్ల ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఓం స్వామియే శరణమయ్యప్ప భక్తి పాటలు కూడా నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు అందించారు.

## 2025 వ్యాలిడిటీ ఆఫ్ పెన్షన్ రూల్స్ వెంటనే రద్దు చేయాలి....

**రేణిగుంట నవంబర్ 16 ప్రభాతవార్త..**



వ్యాలిడిటీ ఆఫ్ పెన్షన్ రూల్స్ 2025 ను వెంటనే రద్దు చేయాలని ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు శ్రీధర్ డిమాండ్ చేశారు. రేణిగుంట సీఆర్ఎస్ బ్రాంచ్ పెన్షనర్స్, రేణిగుంట పెన్షనర్స్ రేణిగుంట రైల్వే స్టేషన్ వద్ద ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు శ్రీధర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ వ్యాలిడిటీ ఆఫ్ పెన్షన్ రూల్స్ 2025ను తక్షణం రద్దు చేయాలన్నారు. ఎనిమిదవ కేంద్ర వేతన సంఘం 2026 కు ముందు రిటైర్డ్ అయిన వారికి పెన్షన్ సవరణలను తప్పకుండా చేర్చాలన్నారు. నాన్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాలను నిధులు లేని ఖర్చు భావించ ఉంచకూడదన్నారు. ప్రస్తుతం ఉన్న పది లక్షల కోట్ల పెన్షన్ పండును పెన్షన్ పథకాల కోసమే వినియోగించాలన్నారు. 8 వ సిపిసి చర్చల విధానంలో ఎస్ సి ఓ ఏ సభ్యులను భాగస్వామ్యం చేయాలన్నారు. పెన్షన్ దయాభిక్ష కాదని వేతనం ద్వారా కార్మికుకు సంక్రమించిన హక్కుని తెలిపారు. కార్యక్రమంలో సిఆర్ఎస్ కార్యదర్శి ఆర్ఎం విజయ్ కుమార్, గుంతకల్ డివిజన్ అధ్యక్షులు జయంత్ కుమార్, చైర్మన్ సురేంద్ర రెడ్డి, సహాయ కార్యదర్శులు వెంకటరెడ్డి, రామ్మూర్తి, ట్రెజరర్ అన్బు, రవీంద్ర, రాజేంద్రప్రసాద్, షణ్ముగం, జైశీల, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా తోటవారి కార్తీక వనభోజన మహోత్సవం

**తిరుపతిరూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త:**



దివ్యరామంలోని వేదిక ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఆదివారం తోట కుటుంబాల ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం వైభవంగా జరిగింది. అఖిల భారత తోటవారి ఐక్యవేదిక నిర్వాహణలో సాగిన వేడుకల్లో తులసి, ఉసిరి మొక్కలకు విశేష పూజలు, కార్తీక దామోదర వ్రతం, సుమంగళి పూజ, కళ్యాణ మహోత్సవం అర్చక స్వాములు గిరీష్ స్వామి నేతృత్వంలో ఘనంగా జరిగాయి. ఆర్థికంగా వెనకబడిన వర్గాలను ఆదుకునేందుకు సేవా కార్యాక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవంలో తోట జయరామయ్య, తోట వెంకటేశ్వర్లు, తోట లక్ష్మీనారాయణ, తోట రామ్‌సాయి, తోట చలం, తోట లోకేష్, తోట మధుసూధన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఏపిఎస్పీడిసిఎల్ సిఎండి

**తిరుపతిరూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త:**



విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు డయల్ యువర్ ఏపిఎస్పీడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆసంస్థ సిఎండి శివశంకర్ లోతేటి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూల్, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 8977716661కు కాల్ చేసి, తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చునని తెలిపారు. వినియోగదారులు సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వినియోగదారులకు విద్యుత్ టోల్ ఫ్రీ నెంబర్స్ 1912, 1800 425 155333కు చేయడం లేదా వాట్సప్ నెంబర్ 9133331912 కు చాట్ చేయడం ద్వారా కూడా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చునని తెలిపారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణను

## అడ్డుకోవడం కోసమే కోటి సంతకాలు

చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**రామచంద్రాపురం, నవంబర్ 16 ప్రభాతవార్త:**



వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవడం కోసమే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టారని వైసిపి విద్యార్థి విభాగం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. ఆదివారం సి.రామాపురం, కెకె పురం పంచాయతీలలో జరుగుతున్న కోటి సంతకాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లా డుతూ కూటమిప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి మెడికల్ కళాశాలలు ప్రైవేటీక రణ దిశగా వడివడిగా అడుగులేస్తుందన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్య అందు బాటులోకి తీసుకురావడం కోసం జగనన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పూర్తిగా విద్యారంగాన్ని ప్రభుత్వ రంగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా వైసిపి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు ఎద్దల చంద్రశేఖర్ రెడ్డి, జడ్పీటిసి ఢిల్లీరాణి భానుకుమార్ రెడ్డి, వైసిపి మహిళా విభాగం మండల అధ్యక్షురాలు జ్యోతి, యూత్ అధ్యక్షుడు పుష్పకాంత్ రెడ్డి, నాయకులు ముచ్చేలు భాస్కర్ రెడ్డి, శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జానకిరామయ్య, వినోద్, పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు జీవితం ఆదర్శవంతం : సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి



గూడూరు, నవంబర్ 16 ప్రభాతవార్త: కమ్యూనిస్టు జీవితం ఆదర్శవంతం, ఆదర్శ కామ్రేడ్ కాలేషా మృతి ఉద్యమానికి లోటు అని తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి పేర్కొన్నారు. ఆదివారం గూడూరు రెండో పట్టణంలోని కాస్మోపాలిటిన్ క్లబ్‌లో కామ్రేడ్ కాలేషా సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ అధ్యక్షత వహించారు. కామ్రేడ్ కాలేషా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముందుగా ప్రజా నాట్య మండలి సభ్యులు క్రాంతి కుమార్ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పి. మురళి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ కాలేషా 40 ఏళ్ల పాటు సీపీఐలో పనిచేశారని, ఆయన తుది శ్వాస వరకు పేదల పక్షాన నిలబడి రాజీ లేని పోరాటం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కేంద్ర సిఈసి సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, సీపీఎం నాయకులు ఎంబేటి చంద్రయ్య, కె.వి. పి.ఎస్ నాయకులు అడపాల ప్రసాద్, నారా గోపాల్, గోను శివకుమార్, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యునైటెడ్ ఫోరమ్ జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్, సీపీఐ నెల్లూరు జిల్లా మాజీ సెక్రటరీ వి.రామరాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, శశి, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, ఏఐటి యుసి నియోజవర్గ అధ్యక్ష, కార్యదర్శులు సి.వి.ఆర్ కుమార్, నారాయణ, ఏఐవైఎఫ్ నాయకులు సివిఎల్, సునీల్, బికెఎంయు నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసమూర్తి, ముఠా వర్కర్స్ నాయకులు వెంకటయ్య, మెడికల్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహేంద్ర, సూళ్లూరుపేట నియోజకవర్గ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సూళ్లూరుపేట ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్ర, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు అరవ పార్వతయ్య, దాసరి వెంకటేశ్వర్లు, జెవివి అధ్యక్షులు వేగూరు రాజేంద్ర ప్రసాద్, వైసీపీ నాయకులు నాగులు, సుభాన్, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## చెందోడులో రక్తదాన శిబిరం



కోట, నవంబర్ 16 ప్రభాతవార్త: రక్తదానం చేయడం వల్ల ప్రాణదాతలవుతారని ఎంవి రావు ఫౌండేషన్ ఛైర్మన్ ముప్పవరపు లీలామోహన్‌కృష్ణ అన్నారు. శుక్రవారం కోట మండలం చెందోడు గ్రామంలో దివంగత ముప్పవరపు వెంకటేశ్వర రావు, ఆదిలక్ష్మిల జ్ఞాపకార్థం ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంవిరావు పౌండేషన్ చెర్మైన్ ముప్ప వరపు లీలామోహన్‌కృష్ణ ప్రారంభించారు. ముందుగా వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మిల చిత్రపటాలకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. మెడిప్లస్ నిర్వాహాకులు ఎం,సురేష్, బ్లడ్ సెంటర్ ఇంచార్జీ, వంశధర్ రెడ్డి, టెక్నీషియన్లు, చంద్రమౌళి, అనిల్, అశోక్‌లు రక్తదాతలను పరీక్షించి రక్తాన్ని సేకరిం చారు. ఈ సందర్భంగా లీలామో హన్‌కృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారికి రక్తం ఎంతో అవసరమని, తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేస్తున్నా మన్నారు. బ్లడ్ బ్యాంకు వారు లీలామోహన్, విజయలక్ష్మిలను శాలువుతో ఘనంగా సన్మానం చేశారు. రక్తదాత లకు సర్టిపికేట్‌లతో పాటు, ప్లాస్కో పండ్లును పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిశేటి సురేష్, రామిశెట్టి ,కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, ఎం.ధరణి, వెంకటేశ్వర్లు,

## చెరువు కాలువ కబ్జాను అడ్డుకున్న అధికారులు



వెంకటగిరి, నవంబర్ 16 ప్రభాతవార్త: పట్టణంలోని అమ్మ వారిపేట చెరువు కాలువ స్థలాన్ని కబ్జా చేస్తుండగా నీటి పారుదలశాఖ ఏఈ బాబు, మున్సిపల్ సర్వే సుబ్రహ్మణ్యం సిబ్బందితో వెళ్లి అడ్డుకున్నారు. కాల్వను జెసిబి పెట్టి పూడ్చేందుకు కబ్జాదారులు ప్రయత్నించారు. కాలుపై మట్టి తోలుతుండగా పనులను ఆపించారు. ప్రధాన రహదారి పక్కన కాలు ఉండడంతో లక్షల రూపాయలు విలువ చేస్తుంది. అయితే ఈ కాలువలను పుడితే వర్షపు నీరు ఇళ్లపైకి వస్తుంది. అధికారులు కబ్జాను అడ్డుకోవడంతో స్థానికులు హర్షించారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో విషపూరిత సర్పాలు

వాకాడు, నవంబర్ 16 ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఉన్న వాకాడు ప్రభుత్వ కార్యాలయల సముదాయంలో విషపూరితమైన సర్పాలు తిరుగుతున్నాయి. మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, ఎన్ఆర్ఇజిఎస్ కార్యాలయం, వెలుగు కార్యాలయం, హౌసింగ్ ఏఈ కార్యాలయం, ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్, అగ్రికల్చరల్ కార్యాలయం పెనుగొండ, సచివాలయం, రైతు సేవ కేంద్రం, ఆధార్ కేంద్రం ఈ సముదాయ భవనంలో చుట్టూ ప్రక్కల విపరీతమైన పిచ్చి మొక్కలు పెరిగి పదులు పొదులుగా ఉన్నాయి, పగల సమయంలోనే కార్యాలయంలోకి పాములు తిరుగుతున్నాయి. రాత్రి వేళలో దారిని వెళ్లే ప్రజలు భయం ఆందోళనకు గురవుతున్నారు. ఇకనైనా సంబంధించిన అధికారులు చొరవ తీసుకుని జంగిల్ క్లియర్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రంథాలయ ఉద్యమ పితామహులకు నివాళ్ళు



వెంకటగిరి, నవంబర్ 16 ప్రభాతవార్త : తూర్పు వీధిలో ఉన్న మహాత్మా గాంధీ శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ ఉద్యమ పితామహులైనటువంటి అయ్యంకి వెంకట రమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం వంటి వారు గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు అద్దంకి విజయలక్ష్మి వారి గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు రత్న శేఖర్, రాధాకృష్ణ, పాఠకులు గ్రంథాలయ సహాయకురాలు లీలావతి సిబ్బంది పాల్గొన్నారు.

## చెన్నూరులో హ్యాపీ డైలీ ఔట్ లెట్ ప్రారంభం



గూడూరు రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త: మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలోని తూర్పు వీధి నందు హ్యాపీ డైలీ ఔట్ లెట్‌ను ఇందుకూరు లక్ష్మణ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణిరెడ్డి మాట్లాడుతూ చెన్నూరులో పాల ఉత్పత్తులకు సంబంధించిన హ్యాపీడైలీ ఔట్ లెట్ ప్రారంభం కావడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టం మురళి, ఇందుకూరు భవనమ్మ, అల్లం కృష్ణయ్య, శ్యామల, అంకమ్మ, ఇందుకూరు లక్ష్మి రెడ్డి, ముప్పాల గిరిధర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, కటికాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రుద్రాభిషేకం



వెంకటగిరి, నవంబర్ 16 ప్రభాతవార్త: పట్టణంలోని కర్ణమ్మ వీధిలో లోని శంకర మఠం లో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహా లింగార్చన, మహా బిల్వార్చనను వేద పండితులు నిర్వహించారు. మట్టితో తయారుచేసిన శివలింగాలకు వేద పండితులు అభిషేకాలు నిర్వహించారు. మట్టితో తయారుచేసిన శివలింగాలకు అభిషేకాలు నిర్వహించారు. వేద పండితులు శివపార్వతులకు పూజలు నిర్వహించారు. వేద పండితులు జేవీఎస్ శాస్త్రి రుద్ర హోమం జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఘనంగా రుద్రాభిషేకం, మహాలింగార్చన, మహా బిల్వార్చన జరిగింది.

## ప్రారంభోత్సవానికి నోచుకొని మండల కార్యాలయం



బాలాయపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త: మండల కేంద్రమైన బాలాయపల్లిలో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన మండల పరిషత్ కార్యాలయ ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. కోటి 60 లక్షల రూపాయలతో ఈ భవనాన్ని నిర్మించారు. అప్పటి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ 2022 సంవత్సరంలో శంకుస్థాపన చేశారు. భవనం మొత్తం పూర్తయిన బిల్లులు రాలేదని కాంట్రాక్టర్ ప్రారంభించేందుకు సుముఖత చూపడం లేదని తెలిసింది. భవనాన్ని ప్రారంభిస్తే బిల్లులు రావని కాంట్రాక్టర్ ఆందోళన చెందుతున్నారు. పాత భవనంలో మండల పరిషత్ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నందువల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఉన్నతాధికారైన చర్య తీసుకొని మండల పరిషత్ భవనాన్ని ప్రారంభించే విధంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అయ్యప్ప స్వామికి అభిషేక పూజలు



వెంకటగిరి, నవంబర్ 16 ప్రభాతవార్త: పట్టణంలోని కైవల్యా నది తీరంలో వెలసి ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా అష్టోత్తర కలశాల జలాలతో అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహిం చారు. పుణనదుల నుండి తెచ్చిన జలాలను కలిశాలల్లో ఉంచి పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు. అయ్యప్ప స్వాములకు ప్రత్యేకంగా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్తీక మాసంలో అయ్యప్ప స్వామికి అభిషేకాలు పూజలు పలు రకాల అలంకరణలు చేశామని తెలిపారు. అష్టోత్తర కలశ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. నిర్వాహకులు గురునాథం, శ్రీనివాసులు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గృహాల కోసం దరఖాస్తు చేసుకోండి

బాలాయపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త : గృహాల కోసం ఈ నెల 30వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయి సత్యం నాయుడు తెలిపారు. చివరి రోజు తరువాత నుంచి ఆన్లైన్‌లో తీసుకోబడవు అని తెలిపారు. ఈ నెల 30 తర్వాత హోసింగ్ మంజూరు నిలిపివేస్తారని తెలిపారు.

# గూడూరు డివిజన్

## భవనాలను క్రమబద్ధీకరణ చేసుకోండి : కమిషనర్

వెంకటగిరి, నవంబర్ 16 ప్రభాతవార్త: అనుమతి లేకుండా పట్టణంలో నిర్మించిన భవనాలను మార్చి నెల 11వ తేదీ 2026వ సంవత్సరం లోపల క్రమబద్ధీకరించు కోవాలని మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి తెలిపారు. 1985 నుండి 31.8.25 వరకు అనుమతి లేకుండా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలు కోసం మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు దగ్ధం



నాయుడుపేట రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త: పట్టణంలోని లోతువాని గుంట ప్రాంతంలో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ఆదివారం ఓ పూరిల్లు దగ్ధమైంది. మంటలు వ్యాపించడంతో ఆ పూరిల్లు పూర్తిస్థాయిలో కాలిపోయింది. అయితే ఘటన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. అయితే ఈ ప్రమాదంలో పూరింట్లోనే బీరువాలో ఇంటి నిర్మాణం కోసం దాచి ఉంచిన రెండున్నర లక్షల రూపాయల నగదు, బంగారు ఆభరణాలు, వస్తు సామగ్రి మొత్తం మంటల్లో కాలిపోయాయి. స్థానికులు అందించిన సమాచారంతో అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నాయుడుపేట రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త: మండలంలోని గొట్టిప్రోలు పంచాయతీలోని పాత ఎస్సీ కాలనీకి చెందిన వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన చెంజి హుస్సేనమ్మ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి అధిక మొత్తంలో ఖర్చు చేశారు. తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు పరసా రాజా ఈ విషయాన్ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో చెంజి హుసేనమ్మకు మూడు లక్షల 30 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు చేశారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అందజేశారు.

## మత్తులో వాహనాలు నడిపిన వారిపై కేసులు

ఓజిలి, నవంబర్ 16 ప్రభాతవార్త: పోలీసుస్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న తొమ్మిది మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులను నాయుడుపేట కోర్టులో మాజరుపరిచినట్లు తెలిపారు. నిందితులు ఒక్కొక్కరికి 10వేల రూపాయలు చొప్పున 90వేల రూపాయలు మేజిస్ట్రేట్ పి.మీనాక్షి సుందరి జరిమానా విధించినట్లు తెలిపారు. మరోసారిత్రాగి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలుశిక్ష విధిస్తామని మేజిస్ట్రేట్ మెచ్చరించారు.

## భక్తులతో కిక్కిరిసిన కోటమ్మ ఆలయం

కోట,నవంబర్ 16 ప్రభాతవార్త : కోటలోని కోటమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. కార్తిక మాసం కావడంతో వివిధ ప్రాంతాల వారు తరలి వచ్చారు.భవానీ శంకర ఆలయం వద్ద షిరిడి సాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో వనభోజనమహోత్సం నిర్వహించారు. ఈ కార్యక్రమాని ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్‌మోహన్ రెడ్డి పర్యేక్షించారు.ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవా సమతి అధ్యక్షుల అల్లం రమణయ్య, ఆవుల సుబ్బయ్య, కోటీశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు తీపి కబురు

కోట,నవంబర్ 16 ప్రభాతవార్త: పల్లె ప్రగతిలో కీలకమైన పంచాయతీలకు తీపి కబురు వచ్చింది. ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం మరో సారి విడుదల చేసింది. త్వరలోనే ఈ నిధులు వాటి ఖాతాలకు చేరనున్నాయి. రెండు నెలల తేడాలోనే ఇవి రావడం విశేషం. పంచాయతీల అభివృద్ధి,నిర్వహాణకు ఆర్థిక సంఘం నిధులు తోడ్పాటుగా నిలుస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుతం ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వీటి విడుదలపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు డబ్బులను ఆయా పంచాయతీలే వినియోగించుకునేలా సహకరం అందిస్తోంది. ఈ క్రమంలో గతడాది డిసెంబరు 15న ఆర్థిక సంఘం నుంచి భారీగా నిధుల రాగా ఈ ఏడాది సెప్టెంబరులో మరో సారి వచ్చాయి. తాజగా రాష్ట్రానికి సంబంధించి రూ. 548.28 కోట్లు విడుల చేస్తూ ఉత్తర్వులు వచ్చాయి.జిల్లాలో జనాభా ప్రాతిపదికన నిధుల కేటాయిపు జరుగుతోంది. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ. సిబ్బంది, గౌరవ వేతనాలు, విద్యుత్ దీపాలు, తాగు నీటి నిర్వహణ, తదితర వాటికి వీటిని వినియోగించునున్నారు.

## కార్తీక వైభవం విశిష్టతపై ప్రవచనాలు

గూడూరు, నవంబర్ 16 ప్రభాతవార్త: పట్టణంలోనీ కోదండరామ దేవస్థానం నందు వాసవి చాలీసా, శివ చాలీసా సృష్టికర్త బొగ్గరపు రాధాకృష్ణ మూర్తి భక్తులకు కార్తీక మాస వైభవం ప్రవచనం గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ కార్తిక మాసం ఆధ్యాత్మిక చైతన్యంను పెంపొందించే సమయం అన్నారు. ఈ కాలంలో శివుడు, కేశవుడు ఇద్దరిని పూజించడం ద్వారా జన్మ జన్మాంతర పాపలు నశిస్తాయని పురాణాలు చెబుతున్నాయనారు. ఈ నెలలో ఉపవాసం, ధ్యానం, భజనల ద్వారా ఆత్మ శుద్ధి సాధించ వచ్చని విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలోసీనియర్ న్యాయవాది పి.వి సాయి కుమార్ రెడ్డి, వసంత్ కుమార్, రామ సుబ్బారెడ్డి, మదనమేటి రమణయ్య, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ కాలనీలో కార్డన్ అండ్ సర్చ్

గూడూరు రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త: రూరల్ ఎస్ఐ తిరుపతయ్య గూడూరు టౌన్, రూరల్ సిబ్బందితో కలిసి గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్రమ్మ కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా దాదాపు 90 ఇళ్లు, 35 వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీల సమయంలో, 5 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

## గ్రామాల అభివృద్ధికి తుడా నిధులు మంజూరు




గూడూరు రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త: మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల అభివృద్ధి కొరకు తుడా తరపున కోటి రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నామని తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని పనిచేసే టిడిపి ప్రభుత్వాన్ని గుర్తుంచుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు టిడిపిని గెలిపించాలని ఛైర్మన్ అన్నారు. గూడూరు పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, ఎమ్మెల్యే సునీల్ కుమార్ నెల్లుటూరు గ్రామంలో పర్యటించారు. స్థానిక నాయకులు భాస్కర్ రెడ్డి తుడా ఛైర్మన్, ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. జడ్పీ స్కూల్లో డిఆర్‌డబ్ల్యు కళాశాల విద్యార్థినిలు ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో తుడా ఛైర్మన్ ఎమ్మెల్యే పాల్గొని మొక్కలను నాటారు తుడా ఛైర్మన్, ఎమ్మెల్యేని టిడిపి కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో తుడా ఛైర్మన్ మాట్లాడుతూ తుడా ఆధ్వర్యంలో ఉండే అన్ని మున్సిపాలిటీలలో తిరుగుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ప్రజలకు అవసరమైన తాగునీరు లైటింగ్ కు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తహసిల్దార్ ప్రసాద్ నాయకులు కిరణ్ కుమార్,వెంకటేశ్వరరాజు, బిల్లు చెంచురామయ్య, మస్తాన్ నాయుడు, పెంచలయ్య,వైయస్సార్, మట్టం శ్రావణి రెడ్డి, గుండాల శ్రీదేవి, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశదీపాన్ని ఆవిష్కరిస్తున్న ఛైర్మెన్



శ్రీకాళహస్తి,నవంబర్ 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో కార్తీక మాసం సందర్భంగా కోట మండపం ఎదురుగా ఉన్న స్థంభంపై ఆకాశదీపాన్ని ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తుండగా సంప్రదాయబద్ధంగా ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ దంపతులు దీపాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్ర-తమిళనాడు సరిహద్దు అడవిలో ఏనుగుల గుంపు

### - అటవీ ప్రాంతంలో నిఘా... ప్రజలను అప్రమత్తం !!

కుప్పం, నవంబర్ 16 ప్రభాతవార్త : కుప్పం మండల సరిహద్దుల్లో ఉన్న ఆంధ్ర -తమిళనాడు బార్డర్‌లోని అటవీ ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచరిస్తోంది. అయితే అవి ఎప్పుడు ఏవైపు వస్తాయోననే ఆందోళన నెలకొంది. కుప్పం మండల సరిహద్దుల్లోనే తమిళనాడు అటవీ ప్రాంతం సైతం ఉంది. దీంతో ఏనుగులు అటువైపు వెళ్తాయా, ఇటు వైపు వస్తాయా అనేది తెలియని పరిస్థితి. ప్రస్తుతం సరిహద్దు అటవీ ప్రాంతంలో ఏడు ఏనుగులు ఉన్నట్లు సమాచారం. ఈవిషయంగా ఎఫ్ఆర్వో జయశ ంకర్ మాట్లాడుతూ తాము సిబ్బందితో సరిహద్దుల్లో అప్రమత్త ంగా ఉంటూ ఏనుగులను తరిమేందుకు చర్యలు చేపట్టామన్నారు. సమీప గ్రామాల ప్రజలు, రైతులను సైతం అప్రమత్తం చేస్తున్నట్లు చెప్పారు.

# కాణిపాకంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ : వాహనాలతో పార్కింగ్ స్థలాలు కిటకిట



కాణిపాకం, నవంబర్ 16 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి అలయంలో ఆదివారం కూడా భక్తుల రద్దీ కొనసాగింది. ఆలయంలో వారంతపు రోజులు, శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు శనివారం వారంతపు రోజు కావడం, ఆదివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు తిరుమల వెళ్ళే భక్తులు, శబరిమల యాత్రకు వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం స్వామివారి దర్శనార్థం పెద్దఎత్తున తరలి రావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు కూడా క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో సుమారు మూడు నాలుగు గంటల సమయం వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన కార్లు, బస్సులు వంటి వాహనాలతో బస్టాండు, పార్కింగ్ స్థలాలు కిక్కిరిశాయి. భక్తుల రద్దీ దృష్ట్యా వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈఓ పెంచల కిషోర్

## చెరువుల మరమ్మతులకు చర్యలు తీసుకోండి

### -ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్



పుత్తూరు, నవంబరు 16 ప్రభాతవార్త : నగరి నియోజకవర్గంలో అవసరమైన చోట్ల చెరువుల మరమ్మ తులకు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖాధి కారులను ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ ఆదేశించారు. ఇరిగేషన్ శాఖ ఇఇ వెంకటేశ్వరప్రసాద్, పుత్తూరు డివిజన్ డిఇ శ్రీనివాసులుతో ఆదివారం ఆయన సమావేశమై చెరువుల పరిస్థితులను చర్చించారు. ఇటీవల కురిసిన వర్షాలకు నియోజకవర్గంలో నిండిన పలు చెరువుల నుంచి నీరు వృధాగా బయటకు వెళ్లిపోకుండా లీకేజీ సమస్యలను అరికట్టాలని తెలిపారు. చెరువులకు నీరు వచ్చే సప్లై ఛానళ్ల మరమ్మతులకు చేపట్టాలన్నారు. ముఖ్యంగా వడమాలపేట మండలంలోని ఎస్‌బిఆర్ పురం చెరువులో నీరు ఎక్కువగా వున్నందున తమ గ్రామం ముంపునకు గురవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో దానికి తగిన పరిష్కార మార్గాలు కనుగొనాలని అధికారులకు సూచించారు. రైతులకు, గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## శివయ్యను దర్శించుకున్న సుప్రీం జస్టిస్



శ్రీకాళహస్తి,నవంబర్ 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వ రుని ఆదివారం సుప్రీం కోర్టుచీఫ్ జస్టిస్ సూర్యకాంత్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఆయనకు దక్షిణ గోపురం వద్ద ఆలయాధికారులు, ధర్మకర్తల మండలి, స్థానిక న్యాయస్థానాల అధికారులు ఘనస్వాగతం పలికారు. దక్షిణ గోపురం వద్ద ఇఓ బాపిరెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కోట్టెసాయి ప్రసాద్ ప్రోటోకాల్ ఎఇఓ మోహన్,ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. ఏర్పాట్లను జిల్లా జడ్జి అరుణసారిక, ప్రోటోకాల్ జడ్జి గురునాథం, స్థానిక కోర్టు న్యాయాధికారులు శ్రీనివాస్ నాయక్, బేబీరాణి, కృష్ణప్రియ పర్య వేక్షించారు. స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి ఆలయ ఛైర్మెన్ కొట్టుసాయిప్రసాద్,ఇఓ డి.బాపిరెడ్డిలు చిత్రపటాలను అందించారు. ఆలయంలో దర్శనం ఏర్పాట్లను ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ఎపిఆర్ఓ రవిలు పర్యవేక్షించారు.

## ఘనంగా అశ్వత్త నారాయణ వృక్షం, వేప వృక్షానికి పెళ్లి



సదుం, నవంబర్ 16 ప్రభాతవార్త : ద్వాదశి సందర్భంగా ఆదివారం ఉదయం శ్రీ సుబ్రమణ్యం స్వామి వారి ఆలయం వద్ద ఉన్న అశ్వత్థ నారాయణ వృక్షం,(రాగి చెట్టు), వేప వృక్షంలకు అర్చకులు వివాహం నిర్వహించారు. అదేవిధంగా నాగుల రాళ్ళకు అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో నడిగడ్డ వైస్ ప్రెసిడెంట్ నాగభూషణ రెడ్డి దంపతులు, గ్యాస్ ఏజెన్సీ ఎల్లారెడ్డి దంపతులు ఉభయ దారులుగా వ్యవహరించారు. ఆలయ ఛైర్మన్ కృష్ణారెడ్డి సభ్యులు మల్ రెడ్డి, సర్పంచ్ మురళీధర్ రెడ్డి, డీలర్ రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## ననియాల సమీపంలో జంట ఏనుగులు



రామకుప్పం, నవంబర్ 16 ప్రభాతవార్త: మండలంలోని ననియాల గ్రామ సమీపంలో ఆదివారం రాత్రినుంచి జంట ఏనుగులు సంచరిస్తున్నాయని అటవీ అధికారులు తెలిపారు. వాటి దారి మళ్లింపుకు చర్యలు చేపట్టామని రాత్రిపూట ననియాల తాండా, ననియాల గ్రామస్తులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎవరూ ఇళ్లనుంచి బయటకు రాకుండా ఉండాలని పొలాల వద్దకు వెళ్లరాదని కోరారు.

## గణనాధుని సన్నిధిలో హీరో సాయి ధరమ్‌తేజ్



కాణిపాకం, నవంబర్ 16 ప్రభాతవార్త: ప్రముఖ సినీ హీరో సాయి ధరమ్‌తేజ్ ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ఎమ్మెల్యే అమరనాధరెడ్డి



తిరుమల,నవంబర్ 16 ప్రభాతవార్తప్రతినిధి:శ్రీవేంకటేశ్వరస్వామిని పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమర నాధరెడ్డి కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం ఆయన శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.